Regd. No: H/NL 18

ఏడుప్రతి 50 పైసలు

శుక్రవారం 26-11-76

OLUCEM
(ఓలూసెమ్)
వాటర్‌ప్రూఫ్ సిమెంటు పెయింట్
మీ ఇంటి గోడలకు రంగురంగుల
ఓలూసెమ్ వేయండి. అందంగాను వుం
టుంది గోడలోకి చెమ్మను చేరనీయదు,
—తయారుచేయువారు—
శోభన్ పెయింట్సు
శోభా నగర్ - నెల్లూరు-3.
ఫోన్ : 506

జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 48 సంపాదకుడు నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 48

A Home
When you are away
From your house
Homely Meals
Decent Rooms
Best service are our specialities.
Don't Miss to stay at-
HOTEL
NAVAYUGA
Phone : 76164
1, Bishop Avenue Road
MADRAS - 600004

# నెల్లూరుజిల్లాకు మూడవ చావుదెబ్బ- హెలికాప్టర్‌లో ముఖ్యమంత్రి రాక!

నెల్లూరు జిల్లాలో దక్షిణ ప్రాంతాలను అతివృష్టి అన్యాయం చేసిపోయి ఇంకా రెండు నెలలైనా కాలేదు; ఉత్తరప్రాంతాలను తుపాను బీభత్సం విలవిలలాడించి వెళ్ళి వట్టుమని పదిరోజులైనా కాలేదు.

## ఇప్పటికి తెలిసిన చావులు 23

ఇంతలోనే జిల్లాకు మూడవసారి చావు దెబ్బ తగిలింది. ఈసారి ఉత్తరం దక్షిణం అనే భేదంలేదు; జిల్లా ఆమూలాగ్రం గడగడలాడించేసింది. 24 తేది మధ్యాహ్నం ప్రారంభమైన వాన రాత్రికి కుండపోత అయింది; 25 తేది కుంభవర్షంగా విజృంభించి, 26 తేదికి ఊహావాడా జలమయమైపోయేట్టు చేసింది. మూడురోజులు ఆకాశం చిల్లులుపడి దా అన్నట్టు వర్షించి, జిల్లాకు ఊహించలేని నష్టాన్ని కల్గించి వెళ్ళింది.

ఇప్పటికి ఏగ్రామం ఎట్లావుందో, ఎంత జననష్టం, ఆస్తినష్టం, పశునష్టం సంభవించిందో తెలుసుకోడానికైనా అవకాశం లేకుండావుంది జిల్లాలో ఎక్కడ బట్టినాహాహాకారాలే, ఆర్తనాదాలే అన్నది మటుకు తెలుస్తూంది.

ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు, చీఫ్ సెక్రెటరీ శ్రీ భగవాన్‌దాసు 27 తేది మధ్యాహ్నం 11-30 గంటలకు హైదరాబాదునుండి హెలికాప్టరులోవచ్చి,దర్గామిట్ట పోలీసు మైదానంలో దిగారు. జిల్లాకలెక్టరు శ్రీ సి. అర్జునరావు, ఎమ్మెల్సీ శ్రీ ఆనం సంజీవరెడ్డి, శ్రీ మేనకూరు గోపాలకృష్ణారెడ్డి, శ్రీ ఆనం భక్తవత్సలరెడ్డి తదితరులు ముఖ్యమంత్రికి జిల్లాపరిస్థితి వివరించారు. ఆయన అర్థగంటసేపువుండి, హెలికాప్టర్ ఎక్కారు. గూడూరు, సూళ్ళూరుపేట, వెంకటగిరి ప్రాంతాలను ఆకాశంనుంచి చూచి తిరుపతి వెళ్ళివుంటారు. ముఖ్యమంత్రి

—కొరవ 6 వ పేజీలో



27 తేది నెల్లూరు పోలీస్‌మైదానంలో హెలికాప్టర్‌నుండి దిగుతున్న ముఖ్యమంత్రి వెంగళరావు

పెండ్లిపిలుపు

శ్రీమతి శ్రీలక్ష్మి శ్రీనివాసులురెడ్డి
శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి B. A; B. L; M. L. A.
కోట (గూడూరుతాలూకా, నెల్లూరుజిల్లా)

మా ప్రథమ పుత్రిక
చిరంజీవి సౌభాగ్యవతి విమలకు

కడపజిల్లా, పులివెందల వాస్తవ్యులు డాక్టరు దేవిరెడ్డి నరసింహారెడ్డి M. B., B. S. గారి ద్వితీయ పుత్రుడు
చిరంజీవి వెంకటరమణారెడ్డికి

1976 సంవత్సరం, డిసెంబరునెల 2.వ తేది, గురువారం ఉదయం 8 గంటలపైన 9 గంటలలోపల కోట రామరాజ్ టాకీస్‌వద్ద వివాహము జరుగును.
ఇదే ఆహ్వానముగభావించి బంధుమిత్రులు సకుటుంబముగ విచ్చేయ ప్రార్థన.

సాయంకాలం 6 గంటలకు శ్రీమతి చేబ్రోలు వనజాక్షమ్మ కళాశాలవద్ద సినీనటులు, కళావాచస్పతి
శ్రీ కొంగర జగ్గయ్య B. A. (Lit) గారి ఆధ్వర్యమున

(1) విశ్వవిఖ్యాతిగాంచిన ధ్వన్యనుకరణ సామ్రాట్
శ్రీ నేరెళ్ళ వేణుమాధవ్ B. A, B. Com, M. L. C.
గారికి సన్మానము. వారి ప్రదర్శనలు.

(2) కవులు సర్వశ్రీ
మల్లెమాల సుందరరామిరెడ్డి
ఉండేల మాలకొండారెడ్డి
శివారెడ్డి శేషురెడ్డి
ముదివర్తి కొండమాచార్యులు
బండి నాగరాజు గారలకు సన్మానము.

(3) శ్రీ వెంపటి చినసత్యంగారి శిష్యురాండ్రు
కుమారి శోభానాయుడు B. A., కుమారి అనుపమ, కుమారి బాల గారల నృత్యప్రదర్శనములు.

ఆదరవాంఛితులు:—(1) సర్వశ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి (2) నల్లపరెడ్డి గోపాలరెడ్డి
(3) నల్లపరెడ్డి సుబ్బారెడ్డి (4) పెళ్లేటి గోపాలకృష్ణారెడ్డి (5) గండవరం బాలకృష్ణారెడ్డి, (6) సోమిరెడ్డి రాజగోపాలరెడ్డి (7) ఎం. బి. రామిరెడ్డి
(8) తిక్కవరపు శివకోటారెడ్డి.

గమనిక.—ఆంధ్రప్రదేశ్ స్టేట్‌రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్‌వారు 2-12-1976 తేది ఉదయం 5 గం.నుండి రాత్రివరకు గూడూరు, కోట, మల్లాం గ్రామాలమధ్య ప్రయాణీకుల సౌకర్యార్థం ప్రత్యేకబస్సులు నడిపెదరు.

# తుఫానుకు బలియైన అభాగ్యులు!

16 తేది రాత్రి కొన్ని గంటలపాటు ప్రచండంగా వీచిన గాలివానకు కోవూరు, కావలి, నెల్లూరు తాలూకాలలో మొత్తం 28 మంది చనిపోయినట్లు గతవారం ఇచ్చాము. వార్తలన్నీ అందిన నేడు ఆ సంఖ్య 30 పెరిగింది! కావలితాలూకాలో ఒక కుటుంబం, కోవూరుతాలూకాలో ఒక కుటుంబం శేషం లేకుండానే పొయ్యాయి.

**కోవూరు - 18**

**కావలి - 10**

**నెల్లూరు - 2**

శవాలు కూడా దొరకని దౌర్భాగ్యస్థితిలో మానాలు సంభవించాయి.

కోవూరు తాలూకాలో 18, కావలి తాలూకాలో 10, నెల్లూరు తాలూకాలో ఇద్దరు మృత్యువువాతబడ్డారు.

ఈ చావులన్నీ యిండ్లుకూలి సంభవించినవే! ఇండ్లంటే పూరిళ్ళు మట్టిగోడ ఇళ్ళు, గుడిసెలు. కొన్ని చావులు రక్షణగల ప్రదేశానికి పోవడానికి ప్రయత్నించి మధ్యలో దుర్మరణం పాలుగావడం జరిగింది ఏమైనా పూరింద్లే ప్రాణాంతక మయ్యాయి. వరదవచ్చినా, వానొచ్చినా పూరిండ్లు కూలిపోతున్నాయి; పేదవాడు నేలకు కరచుకొనిపోతున్నాడు. అవడలో వడో వందో చేతిలో పెట్టి కళ్ళనీళ్ళు తుడవడం కాకుండా, వాళ్ళకు శాశ్వతమైన సహాయం చేసే మార్గాన్ని గూర్చి ప్రభుత్వం ఆలోచించడం అవసరం. అసలు పూరిళ్ళకు ఇన్సూరెన్సు వంటి రక్షణ అవసరమూ అనిపిస్తుంది.

16 తేది గాలివానకు బలియైన అభాగ్యుల వివరాలు తాలూకా వారీగా యిస్తున్నాము.

### కావలి తాలూకా

కావలి టవున్‌లో చక్కటూరి వెంకటరామమ్మ (10) అనే యానాది బాలిక గుడిసెకూలి జీవసమాధి అయిపోయింది.

తాళ్ళపాలెంలో యిరువురు మృతి చెందారు. పాముల లక్ష్మయ్య కుమారుడు, 30 ఏండ్ల యువకుడు; ముదలి రామయ్య (55).

బ్రాహ్మణక్రాక మజరా గన్నవరంలో మోచర్ల రామమూర్తి (45) అనే ప్రాథమికోపాధ్యాయుడు ఒక పొగాకు బ్యారెజీలో కాలక్షేపం చేస్తున్నాడు. అది కూలింది, అతను హరీ అన్నాడు! ఆ వూళ్ళోనే మరొక బ్యారెజీలో ఉప్పలపాటి కొండయ్య (3?) కాపురముంటున్నాడు.

—కొరవ 10 వ పేజీలో

# జిల్లా చరిత్రలో ఆరు తుఫాన్లు

నెల్లూరుజిల్లా తుఫాన్ల చరిత్ర పొత్తాలు తిరగదోస్తే, మొన్నటి తుఫాను వంటివి — దాదాపు అంతటి బీభత్సం కల్గించినవి — ఒక అరడజనుదాకా కనుపడుతాయి. చిల్లర మల్లర గాలివానలు, సుడిగాలుల సంగతి అటుంచండి; జిల్లాకు చెప్పుకోదగిన నష్టం జ్ఞాపకం వుంచుకో

## 1927 పెద్దగాలివానకు మృతుల సంఖ్య 629

దగిన కష్టం కల్గించిపోయిన తుఫాన్లను గురించి మాత్రమే ఇక్కడ ప్రస్తావించుకొందాము.

వాతావరణ పరిస్థితులననుసరించి నవంబరు, డిసెంబరు నెలల్లో తుఫాను రావడం సర్వసాధారణం. కానీ 1820లో మండు వేసవిలో రెండు తుఫాన్లు జిల్లాను ముట్టడించడం చిత్రం. ఆ సంవత్సరం మార్చినెలలో ఒక పెనుతుఫాను వీచింది; తిరిగి మేనెలలో మరొక తుఫాను ముట్టడించింది. అవి రెండూ ఉధృతమైనవే! వాటివల్ల జిల్లాకెంత నష్టం వాటిల్లిందీ స్పష్టంగా తెలియదుకానీ, సముద్రతీర ప్రాంతాలకు మాత్రం పెద్దదెబ్బే తగిలినట్టుంది. సముద్రం ఉప్పొంగి, చెలియలకట్టదాటి, తీరాన్ని కొంతదూరందాకా ఆక్రమించిందట

1857 నవంబరులో మరొక తుఫాను జిల్లాను బీభత్సంపాల్జేసింది. పంటలు, చాలాచోట్ల తీవ్రంగా నష్టపోయాయి; లెక్కలేనన్ని చెరువులు గండ్లు తెగిపోయాయి. చెరువులు కొన్నిగాల మరమ్మతు పబ్లిక్ వర్క్సు వారికి సంబంధించినవి. అయినా, ఈ తుఫానువల్ల కల్గిన నష్టాన్ని సత్వరం పూడ్చడానికి ప్రభుత్వం అత్యవసర పరిస్థితుల్లో రెవిన్యూ శాఖను పూనిందాల్సి వచ్చింది జిల్లాలోని తాసిల్దార్లకు చెరువులు పూడ్చవలసి వచ్చింది: పబ్లిక్ వర్క్సులో ఏ మాత్రం అనుభవంలేని, కనీసం వడ్రపని అయినా చెయ్యించలేని తాసిల్దార్లు ఆజమాయిషీ క్రింద చెరువు మరమ్మతు చేయించడంవల్ల చాలా అవకతవకలు, దుబారాలు జరిగాయని లెఫ్టినెంట్ ముల్లిన్స్ అనే డిస్ట్రిక్ట్ ఇంజినీరు 1858 ఫిబ్రవరి 26 తేదిన జిల్లా కలెక్టరుకొక నివేదిక పంపాడు:

—కొరవ 8 వ పేజీలో



నెల్లూరు తాలూకాలో తుఫాను తాకిడికి మైపాడు [illegible] పాడు గ్రామంలో కూలిపోయిన అరటితోటలలో ఒకటి. ఇది ఆ సర్‌పంచ్ రేబాల సుబ్బారెడ్డిది.

# కోవూరు, కావలి తాలూకాల్లో తుఫాను విలయతాండవం!

ప్రకృతి విలయతాండవం అంటారు; కాలభైరవ నృత్యం అంటారు; వికటాట్టహాసం అంటారు—పుస్తకాల్లో. ఆ సంభవం ఎలా అదెట్టావుంటుందో కాస్త రుచిచూపించి వెళ్ళింది మొన్నటి తుఫాను. పోయిననెలలో అతివృష్టి వరదలు జిల్లాలో దక్షిణ ప్రాంతాన్ని కబళించాయికదా, ఇక ఉత్తర ప్రాంతాన్నిమటుకు ఎందుకు వదలిపెట్టాలనుకొన్నదేమో ప్రకృతి; 16 తేదిరాత్రి దాదాపు రెండు, రెండున్నరగంటలసేపు తన వికృతరూపాన్ని ప్రదర్శించింది, గడగడలాడించేసింది. గంటకు 120 కి. మీ. వేగంతో తుఫానుగాలులు వీచాయని వాతావరణ పరిశీలకుల అంచనా. ఆ లెక్కలేమిటో మాకు తెలియదు గాని, ఒక మోస్తరు మనిషి గడ్డిపోచ మాదిరి కొట్టుకుపోయేట్టుండిందన్నది చాలామంది అనుభవం. తలుపులు మూయడానికి కిటికీదగ్గరకు వెళ్ళబోతే, ఈదురగాలి యిసుక్కి ఆవతలికి కొట్టేసిందని మరొకరి అనుభవం. ఇక ఊహించుకోండి ఆ రుద్రరూపం, ఆ ఘోరం.

నెల్లూరు, కోవూరు, కావలి తాలూకాలకుమాత్రం తుఫాను తాకిడి వుండింది. అందులో నెల్లూరు తాలూకాకు పెద్దనష్టమేమీలేదు కోవూరు, కావలి తాలూకాలకే అపారనష్టం. వాటిలోనూ కావలి తాలూకాకు కోలుకోలేనిదెబ్బ. జననష్టమైతే కోవూరు తాలూకాలో ఎక్కువగావుండింది. కానీ, పంటనష్టం, ఆస్తినష్టం కావలితాలూకాలో విపరీతం.

నెల్లూరునుండి కావలికి వెళ్తుంటే,

> **ప్రత్యక్ష కథనం**

కమ్మపాలెం దాటినతర్వాత రోడ్డంతా శ్మశాన సదృశంగా కనబడ్తుంది. 18 తేది ఉదయం నెల్లూరునుండి కావలికి ప్రయాణం ఏడుగంటలసేపు పట్టిందంటే ట్రంకు రోడ్డు ఏవిధంగా వుండివుండాలో ఊహించండి. అడుగడుక్కూ ఒక చెట్టు కూలి, జాతీయ రహదారికి సాష్టాంగదండప్రణామాలాచరిస్తున్నట్టుండింది. ఒక కొమ్మ, ఒక రెమ్మ విరిగిపోవడం కాదు; ఏ భీమసేనుడో ఘటోత్కచుడో పెళ్ళగించినట్టు కూకటివేళ్ళతోసహా నేలమట్టమైపోయాయి ఏ వందఏళ్ళనాటి చెట్లో అవి! 1888 ప్రాంతాల్లో గ్రాండ్ ట్రంకురోడ్డు పొడవునా చెట్లు నాటించాలని ప్రభుత్వం తలపెట్టి, 55 వేలరూపాయలు మంజూరు చేసింది. 1885 నాటికి ట్రంకురోడ్డుమీద 13,181 చెట్లుండేవి; అవి 1897 నాటికి 63,582 అయ్యాయి; 1906 కల్లా 7 వేల 373 కు పెరిగాయి ఈ పాతసంగతి ఎందుకు ఉటంకిస్తున్నామంటే ఈ తుఫానుకు కూలిపోయిన చెట్లలో చాలాభాగం అనాటివి కావచ్చు.

టెలిఫోన్ తీగెలు, కరెంటు వైర్లు ఉయ్యాల మాదిరి ఊగులాడ్తున్నాయి; స్తంభాలు భరతనాట్యం చేస్తున్నట్లున్నాయి. ఒకచోట, రెండుచోట్లకాదు; దారి పొడవునా ఇదే దృశ్యం!

నెల్లూరు, కోవూరు తాలూకాల్లో అరటితోటలు, ఆకుతోటలు సమూలంగా నాశనమైపోతే, కావలి తాలూకాలో పొగాకు పంటకు విపరీతమైన నష్టం వాటిల్లింది; నిమ్మతోటలు, మామిడి తోపులుకూడా బాగా దెబ్బతిన్నాయి. తాలూకా మొత్తం మీద 3 వేల ఎకరాలలో ఎర్రనేలపొగాకు ఎందుకూ పనికిరాకుండా పోయిందంటున్నారు. సముద్రతీరంలోని మామిడి తోట

—కొరవ 11వ పేజీకో



కోడూరుపాడు ప్రాంతంలోనే చిందరవందరైపోయిన ఒక తమలపాకుల తోట

